## ఎన్నికల అధికారులకు సహకరించాలి



ఆర్ వో జి.గణేశ్

మధిర, నవంబర్ 2: మధిర అసెంబ్లీ స్థానానికి పోటీ చేయనున్న అభ్యర్థులు ఎన్నికల అధికారులకు సహకరించాలని మధిర రిటర్నింగ్ అధికారి జీ.గణేశ్ సూచించారు. గురువారం మధిర అసెంబ్లీ నియోజకవర్గ నామినేషన్ కేంద్రంలో ఆయన నమస్తే తెలంగాణతో మాట్లాడుతూ శుక్రవారం నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల లోపు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. ప్రతి అభ్యర్థితో పాటు నలుగురు వ్యక్తులకు మాత్రమే అనుమతి ఉందని, నిబంధనలను తప్పనిసరిగా పాటించి ప్రశాంత వాతావరణంలో నామినేషన్లు దాఖలు చేసుకోవాలని ఆయన అభ్యర్థులను కోరారు.

## పంటల సాగుపై రైతులకు శిక్షణ



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి

బోనకల్లు, నవంబర్ 2: బోనకల్లు, రావినూతల, ముష్టికుంట్ల, గోవిందాపురం-ఎల్, కలకోట, చిన్నబీరవల్లి గ్రామాల్లో వ్యవసాయ అధికారి సరిత క్షేత్రస్థాయిలో రైతు శిక్షణ కార్యక్రమాలను గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూడో మోనస్ ఫ్లోర్‌సెన్స్ బ్యాక్టీరియాతో వరి విత్తన శుద్ధి చేయడం ద్వారా నేల, విత్తనం ద్వారా సంక్రమించే తెగుళ్లను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎర్రగుంట సాధన, దారగాని కల్యాణి, మరీదు త్రివేణి, పండగ అనూష, మురికిపుడి తేజ, నాగినేని నాగసాయి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల పరామర్శ



నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎర్రుపాలెం, నవంబర్ 2: మండలంలోని మీనవోలు గ్రామంలో యరమల నారాయణరెడ్డి, బనిగండ్లపాడు గ్రామంలో శీలం రామిరెడ్డి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలను బీఆర్ఎస్ నాయకులు గురువారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు శీలం కవిత, పంబి సాంబశివరావు, సంక్రాంతి కృష్ణారావు, శెట్టిపల్లి మదన్మోహన్‌రెడ్డి, నాని, పుల్లారెడ్డి, మాదాల వెంకటేశ్వరరావు, గొల్లపూడి లెనిన్, నరేశ్, తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల నివాళి

ఎర్రుపాలెం, నవంబర్ 2: నారాయణపురం గ్రామానికి చెందిన చింతల వెంకటనారాయణ సతీమణి సావిత్రి గురువారం మృతి చెందారు. బీఆర్ఎస్ నాయకులు ఆమె మృతదేహం వద్ద నివాళి అర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, సింహాద్రి వెంకటేశ్వరరావు, చిన్నబాబు, నాగేశ్వరరెడ్డి, రంగారావు, రాజశేఖర్‌రెడ్డి, వెంకటరామయ్య, రాము, సురేశ్, బ్రహ్మానందరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, కృష్ణారెడ్డి ఉన్నారు.



నివాళి అర్పిస్తున్న నాయకులు

# పార్టీ గెలుపు కోసం శ్రమించాలి





మాట్లాడుతున్న కమల్‌రాజు, పార్టీలోకి ఆహ్వానిస్తున్న లింగాల

- కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేయాలి
- సీఎంను విమర్శించే స్థాయి 'భట్టి'కి లేదు
- ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు

ముదిగొండ, నవంబర్ 2: పార్టీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు అహర్నిశలూ శ్రమించాలని జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజు పిలుపునిచ్చారు. త్వరలో ఏర్పడబోయే బీఆర్ఎస్ ప్రభుత్వంలో మన మధిర నుంచి కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే ఉండాలని అన్నారు. కేసీఆర్‌ను మూడోసారి కూడా ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ముదిగొండ, యడవల్లి గ్రామాల్లో గురువారం ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 5న ఖమ్మంలో జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మండలం నుంచి భారీగా స్థాయిలో పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రతి పక్షాలను ప్రజలు విశ్వసించడం లేదని అన్నారు. అందుకే సీఎం కేసీఆర్ మీద కాంగ్రెస్ నేత భట్టీ విక్రమార్క అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. శ్రేణులు వాటిని తిప్పి కొట్టాలని సూచించారు. అసలు సీఎం కేసీఆర్‌ను విమర్శించేస్థాయి భట్టికి లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముదిగొండలో ఐదుగురు, యడవల్లిలో ఇద్దరు బీఆర్ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు సామినేని హరిప్రసాద్, పసుపులేటి దుర్గ, పోట్ల ప్రసాద్, మీగడ శ్రీనివాస్‌యాదవ్, గడ్డం వెంకటేశ్వర్లు, మందరపు లక్ష్మి, కోటి అనంతరాములు, అమరయ్య, రొంపిచర్ల సత్యవాణి, రాయపాటి సతీశ్, మల్లారాపు నరేశ్, వాకదాని సుధారాణి, బంకా మల్లయ్య, మందరపు ఎర్ర వెంకన్న, తోట ధర్మారావు, పసుపులేటి వెంకట్, పచ్చ సీతరామయ్య, తేరాల రామరావు, కోడెబాబు, బ్రహ్మారెడ్డి, ఉపేందర్, నాగబాబు, షేక్ కాజా, కిరణ్, రాంబాబు, పడిశాల భద్రయ్య, వెంకటరత్నం, దారా రాము, స్వాతి, కొమ్మూరి రమేశ్, శకంర్, నానబాల కిరణ్, పాపారావు, రాజేశ్, సురేశ్, శ్రీనివాస్, పిచ్చయ్య, పొనుకుల కోటేశ్, షేక్ మైబు, వీరబాబు, కనకయ్య, యుగందర్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల ప్రచారం





బోనకల్లు : ముష్టికుంట్లలో నాయకుల ఇంటింటి ప్రచారం, ఎర్రుపాలెం : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

బోనకల్లు, నవంబర్ 2: ముష్టికుంట్ల, తూటికుంట్ల, రావినూతల గ్రామాల్లో మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపును కాంక్షిస్తూ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి కారు గుర్తుపై ఓటు వేసి కమల్‌రాజును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బంధం శ్రీనివాసరావు, చేబ్రోలు మల్లికార్జునరావు, వేమూరి ప్రసాద్, షేక్ బీజాన్‌బీ, కొమ్మినేని ఉపేందర్, దూబా కృష్ణ, మాధవరావు, పాపినేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, నవంబర్2: రెడ్డిపాలెం ఎన్టీఆర్‌కాలనీలో మధిర ఏఎంసీ మాజీచైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పీటీసీ శీలం కవిత ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు రామకోటేశ్వరరావు, మొగిలి అప్పారావు, మస్తాన్‌వలీ, బాజీ, పుల్లారెడ్డి, చిన్నంరాము, హుస్సేన్, భాస్కర్, శ్రీను, రవి, నంద్రు రవి, దానయ్య, పద్మ, చిరంజీవి, వెంకయ్య, షేక్ బిస్మిల్లా తదితరులు పాల్గొన్నారు.

చింతకాని, నవంబర్ 2 : రామకృష్ణాపురం, నాగిలిగొండ, నాగులవంచ, లచ్చగూడెం, బస్వాపురం, కొదుమూరు తదితర గ్రామాల్లో కమల్‌రాజ్ గెలుపు కోరుతూ ఆయా గ్రామాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం ముమ్మరం చేశారు. నాగిలిగొండలో వివిధ సంక్షేమ ఫలాలు అందుకున్న రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మధిరరూరల్, నవంబర్2: ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మండలంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి లింగాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు.







చింతకాని : నాగిలిగొండలో ప్రచారం, కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం, మధిర రూరల్ : ఇల్లూరులో ప్రచారం

## ఎక్సైజ్ అధికారుల తనిఖీ

ఎర్రుపాలెం, నవంబర్ 2: ఖమ్మం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జీ.నాగేంద్రరెడ్డి మండలంలోని మీనవోలు మద్యంషాపులో గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మద్యం అమ్మకాలు, లైసెన్స్ రూల్స్ ప్రకారం చేయాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలంగాణ- ఆంధ్రా రాష్ట్ర సరిహద్దు రాజుపాలెంవద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును, బోనకల్లు మండల సరిహద్దు చెక్‌పోస్టును తనిఖీ చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం అమ్మకాలు, నల్లబెల్లం, పటిక, గంజాయి రవాణ సంబంధించి ఎక్సైజ్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మధిర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌ప్రసాద్‌కు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో ఎర్రుపాలెం సివిల్ ఎస్సై సురేశ్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు చంద్రశేఖర్, శార్వాణి, సిబ్బంది సీ.హెచ్.గోపి, షేక్ రియాజ్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



చెక్‌పోస్టును పరిశీలిస్తున్న జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి నాగేంద్రరెడ్డి

## కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కొనుగోళ్లను ప్రారంభిస్తున్న చంద్రశేఖర్

మధిర, నవంబర్ 2: పత్తి కొనుగోలు కేంద్రాన్ని మధిర మార్కెట్ పరిధిలో గల రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ ప్రథమ శ్రేణి అధికారి కే.చంద్రశేఖర్ తెలిపారు. గురువారం మార్కెట్ పరిధిలోని దెందుకూరు వద్ద కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు నాణ్యమైన పత్తిని తీసుకొచ్చి విక్రయించుకోవాలన్నారు. రైతులకు సంబంధించిన పాస్‌పుస్తకం జిరాక్స్, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ తప్పనిసరిగా తీసుకురావాలని, ఒక రైతు నుంచి 24 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీసీఐ కాటన్ పర్చేజ్ ఆఫీసర్ కొట్టి శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.